
**సుఖ సంతోషాలలో పాలుపంచుకునే తోడు-నీడ లేకుండా చేసే పరిశోధనలు ఎవరికోసం?**

# మిసెస్ నీలకంఠరావు

## చందు సోంబాబు

నీలకంఠరావు సైంటిస్ట్. బంగారాన్ని చౌక పద్ధతిలో తయారుచేసే పద్ధతి కని పెట్టాలని దీక్షపూని లాబొరేటరీకి అంటుకు పోయాడు. వేళకి భోజనం అదీ కూడా లేకుండా సహం చిక్కిపోయాడు. అయినా పరే పట్టుదల మాత్రం విడిచిపెట్టలేదు. అసిస్టెంటు సీతాపతి అతని ధాటికి తట్టుకో లేక మూడ్రోజుల క్రితవే పలాయనం చిత్తగించేడు.

నీలకంఠరావు ఆ రోజు చాలా బిజీగా వున్నాడు. రోజూ కంటే శ్రద్ధగా అకుంఠిత దీక్షతో తన పరిశోధనలో నిమగ్నమై పోయాడు. అత ననుకొన్నట్టుగా సరైన ఫలితం కనబడక పోయేసరికి నిస్పృహతో లాబొరేటరీలోనే ఈజీఛైర్లో పడుకొని సిగరెట్ వెలిగించి ఆలోచనల్లో పడి పోయాడు.



బోయ్ పరుగెత్తు కొచ్చాడు.

"సర్, ఫోన్ వచ్చింది."

"ఎక్కడ్నించి"

"ఇంటి దగ్గర్నుంచి"

"తర్వాత మాట్లాడతానని చెప్పు"

"అలాగే సర్" బోయ్ పరుగెత్తికెళ్ళి పోయాడు.

"సర్"

తలెత్తి చూశాడు.

రెండో అసిస్టెంటు కుమార్ వినయంగా నుంచున్నాడు.

నీలకంఠరావు పేరుని చూచి మరీ అంత పెద్దవాడని ఎవరూ అనుకోనవసరం లేదు. ముప్ఫయి లోపువాడే. కుమార్ కంటె మహా అయితే రెండు లేక మూడు సంవత్స రాలు పెద్ద. అయినా నీలకంఠరావుని గురు వుగా నమ్మేడు కుమార్. నీలకంఠరావు దగ్గర నేర్చుకోవలసింది చాలా వుందని అతని అభిప్రాయం. అది అతిశయోక్తి కాదు. నిజం కూడాను.

నీలకంఠరావు తలెత్తి చూడకుండానే "ఎస్" అన్నాడు.

"మీరు మరీ నీరసించి పోయారు. ప్లీజ్ టేక్ రెస్ట్ సర్."

"నో రెస్ట్ బిజినెస్ మిస్టర్ కుమార్. మనం చేస్తున్న ఈ ప్రయోగంపైన దేశం భవిష్యత్తు ఆధారపడింది. పైగా మన ముఖ్యమంత్రికి కూడ ఈ విషయమై మనం తెలియపర్చాము"

"ఎస్ సర్, కానీ కాస్త రిలాక్స్ అయితే తిరిగి, ఫ్రెష్‌గా మొదలు పెట్టొచ్చు. డ్రాయింగ్ రూంలో మీ ఫ్రెండ్స్ డాక్టర్ గారు, లాయర్‌గారు వెయిట్ చేస్తున్నారు."

వాళ్ళిద్దరికి వృత్తిపైన శ్రద్ధ లేదు. నా టైమ్ కాస్తా పాడుచేస్తేగాని వీళ్ళకి నిద్రపట్టి చావదు" విసుగ్గా లేచాడు.

"ఎన్ని కిలోల బంగారం చేశావోయ్" అడిగాడు లాయర్ ధర్మారావు.

"నీ పద్ధతి నాకేం బాగాలేదోయ్ నీల కంఠం. కాస్త హెల్త్ సంగతి అదీ చూసుకోనవసరం లేదా? ఏదీ, పల్స్ చూడనీ" అన్నాడు డాక్టర్ రెడ్డి.

"డ్యూటీ ఫస్ట్"

"అందరూ డ్యూటీ చెయ్యకుండానే తప్పించుకోడం లేదు" అన్నాడు రెడ్డి.

"ఇంతకీ ఏం పని మీదొచ్చారు."

"కాస నిన్ను మందలించి హెచ్చ రించి పోదామని వచ్చాం,"

"దేనికి?"

"దేనికా—నీ, మోతాదు మించకూడ దని," నసిగాడు రెడ్డి.

"చెప్పేదేదో సరిగ్గా చెప్పి చావు," విసుక్కున్నాడు నీలకంఠరావు.

"అంటే మరేం లేదు బ్రదర్. ఎంత డ్యూటీ ముఖ్యమనుకున్నా మనిషన్న తర్వాత కాస్త ఆటాపాటా సరదా వుండాలి. బొత్తిగా నువ్వు ఇంటి సంగతి మర్చి పోడం. అడపాదడపా మాలాంటి మిత్రుల్ని సంతోషపెట్టడం మర్చిపోకూడదు," అన్నాడు ధర్మారావు.

"అఫ్ కోర్సు...."

"అఫ్ కోర్సని వూరుకుంటేకాదు. చూసింది నీకు చెప్పడం స్నేహధర్మం. కానీ...." నసిగాడు రెడ్డి.





రు. 8000-00 విలువగల బహుమతులు గెలవండి: ఎంట్రీ ఫీజు లేదు.

సహాయమునకు 30 మొత్తము గల నమూనా

| | | |
|---|---|---|
| 7 | 12 | 11 |
| 14 | 10 | 6 |
| 9 | 8 | 13 |

మొదటి బహుమతి : వాచీలు, కెమెరాలు, టేపు రికార్డర్, రికార్డుప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో ఏదైనా ఒకటి. కన్సొలేషన బహుమతి అమెరికన్ డిజైన్ చీరలు లేక 3 బ్యాండ్ హైఫి ట్రాన్సిస్టర్ అమ్మకం ధరపై ఇతర వాటిలో వేరుగా వున్న ప్రత్యేక కొల్యూషనుకు మొదటి బహుమతి. అదే రకంగా వున్న సొల్యూషను కన్సొలేషను బహుమతి వుండును. ఇది ఒక సేల్సు ప్రమోషన్ పథకం. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు కట్టుబడ్డమైనది.

ముగింపు తేదీ : 12-9-77

తెల్లకాగితముపై పదహారు ఖాళీ గడులను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 7 (ఏడు) నుంచి 15 (పదిహేను) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా అయిమూలగా ఎటుకూడినా మొత్తం 33 (ముప్పది మూడు) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజి ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. బహుమతులు గెలుపొందినట్లు పంపు ఉత్తరంలో తెలియపర్చబడిన పద్ధతికి లోబడి బహుమతులు పంపబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. వివాదములు ఢిల్లీ జ్యూరిస్ డిక్షన్‌లోనే

BOBBY TEXTILES (WAJ) 22/7. Kailash Nagar, Delhi-31.







"వెధవ సస్పెన్సు మాని అసలు సంగతి చెప్పు."

"ఏంలేదు. మిసెస్ నీలకంఠరావు విషయం...."

ధర్మారావు మాటలు పూర్తికాందేనే నీల కంఠరావు నొసలు చిట్లించాడు.

"ఏంరా. నువ్విలా లాబ్‌ని కౌగలించు కొని కూర్చుంటే ఆవిడ ఎవరో బోయ్ ఫ్రెండ్‌తో పార్కుల్లో షికార్లు కొడు తోంది" రెడ్డి పూర్తి చేశాడు.

నీలకంఠరావు రోమాలు నిక్కపొడుచు కున్నాయి. గబగబా లాబ్‌లోకి నడిచి రివా ల్వార్ తీసుకున్నాడు. అతన్నలా చూసే సరికి కుమార్ అదిరిపోయాడు.

"ప్లీజ్ ఫాలోమీ" అన్నాడు నీలకంఠ రావు.

కుమార్ అక్షరాలా అతని మాటని పాటిం చాడు.

రెడ్డి ధర్మారావు పిలుస్తున్నా వినిపించు కోకుండా కారు స్టార్ట్ చేశాడు.

కుమార్ కంతా అయోమయంగావుంది.

కారు పబ్లిక్ గార్డెన్‌లో చాలాచోట్ల తిప్పాడు. మిసెస్ నీలకంఠరావు కనిపించ లేదు. ప్రతి ఆడదాన్ని, పక్కన మొగా డున్న ప్రతి ఆడదాన్ని పట్టి పట్టి గుచ్చి గుచ్చి చూస్తున్నాడు. అతన్ని పిచ్చివాడిలా చూస్తున్నారు కొంతమంది. మరి కొందరు తిట్టుకున్నారు. కారు పబ్లిక్ గార్డెన్ నుంచి నౌబత్ పహాడ్‌కి పోనిచ్చాడు. అదంతా తిరిగాడు.

మిసెస్ నీలకంఠరావు కనబడలేదు.

అతనికి కోపం క్షణం క్షణం పెరిగి పోతోంది.

కనబడితే కాల్చి పారెయ్యాలి.

ప్రాణాల్తో వదిలిపెట్టకూడదు.

కారు కదిలింది. టాంక్‌బండ్ ఆ కొస నుంచి ఈ కొసవరకు, ఈ కొస నుంచి ఆ కొసవరకూ నాలుగు సార్లు తిప్పాడు.

మిసెస్ నీలకంఠరావు కనబడ్లేదు.

కొంపదీసి ఈ పూర్ణించిగాని చెక్కేసిందా? ఏదో షాపులోంచి ఇంటికి ఫోన్ చేశాడు.

"హలో. ఎవరూ మాట్లాడేది?"

"నేను రామయ్యని"

"రామయ్యంటే?"

"ఇంట్లో వంటమనిషిని బాబూ!"

"ఓ నువ్వా"

"అవునయ్యా, అమ్మగారు మీ కోసం తపించిపోతున్నారు ఇంటికి రండయ్యా"

"అమ్మగార్ని పిలువు"

"..... ....."

"ఎవరు మాట్లాడేది?" నీలకంఠరావు అడిగాడు.

"మీ అమ్మని బాబూ"

"అమ్మా, ముందు మిసెస్ నీలకంఠరావుని పిలువు"

"మిసెస్ నీలకంఠమా?" గాబరాగా అడిగింది తల్లి.

"అవును, నీ కోడల్ని ఫోన్ దగ్గరకి పిలువు."

"వురే నీలకంఠుడూ. నీ కేమయినా దెయ్యం పట్టిందేరా, లేక తాగి మాట్లాడుతున్నావా?"

నీలకంఠానికి ఆ మాటలు వెంటనే అర్థం కాలేదు. కుమార్‌కి అర్థం అయింది.

"సర్" అంటూ అతని చేతిలోని రిసీవర్ తీసుకొని క్రేడిల్ పైన పెట్టేసి

"ఎక్స్‌క్యూజ్ మీ సర్, మీరు బంగారం తయారుచేసే ఫార్ములా సాధించే ప్రయత్నంలో మీరు చాలా చాలా మర్చిపోతున్నారు. మీరింకా బ్యాచిలరేనండి. మీకింకా పెళ్ళికాలేదు," కుమార్ చెప్పాడు.

అతని మాటలకి ముందు సిగ్గు పడ్డాడు. అటు తర్వాత పగలబడి నవ్వేసి,

"సారీ, పద. వెధవలు నన్ను ఆట పట్టించారు" అంటూ కారుకేసి నడిచాడు నీలకంఠరావు.

"సర్ ఒక్కమాట" కుమార్ అన్నాడు.

"ఎస్" కారుని పరుగెత్తిస్తూ అడిగాడు నీలకంఠరావు.

"మీకీ ఆబ్‌సెంట్ మైండ్‌నెస్ పోవాలంటే మిసెస్ నీలకంఠరావుగారు రావాలి" అన్నాడు కుమార్.

"ఎస్, యూ ఆర్ కరెక్ట్" అన్నాడు నీలకంఠరావు నవ్వుతూ — కారు రోడ్డుపైన మెత్తగా జారుతోంది.

★

నేటి ఫ్యాషన్లకు ప్రత్యేక నిలయం

విమల్‌వారి సూటింగ్, షర్టింగులకు దయచేయండి

**ఆ రా ధ న**

శ్రీ లక్ష్మి క్లాత్ స్టోర్స్ ఎదురుగా, కొత్తగూడెం.

**18-8-1977 న ప్రారంభం!**

(B. A. P.)

# మీరు నిరుద్యోగులా?

## మీ సమస్యకు తక్షణ పరిష్కారం నాయుడు సేవింగ్స్.

మా స్కీములో మీరు చేర్పవలసిన కనీస మెంబర్లు 5 గురు మాత్రమే!

నెలకు రు. 1000/- నుండి రు. 2000/- వరకు ఆర్జించవచ్చును.
మెంబరుకు వచ్చిన బహుమతులపై 3% కమీషను లభించును.
మా స్కీములో ఏజంట్లు కొరకు రు. 15,00,000 కమీషనుగా కేటాయించబడినది.
అంతే కాకుండా.........
ఏజంటుకు రాలీస్ సైకిల్సు, సువేగా మోపెడ్‌లు, విజయ్ డీలక్సు స్కూటర్లు ఉచితముగా ఇవ్వబడును.
"చందు గ్రూప్"లో బ్యాంక్ గ్యారంటి సౌకర్యం గలదు.
ఏజన్సీలు అతి పరిమితము!
ఈ రోజే మీ ఏరియాలో ఏజన్సీ, ఏజన్సీ ఆఫీసులకై దరఖాస్తు చేయండి.

NAIDU SAVINGS PRIVATE LTD

మీ ప్రాంతీయ పొదుపు సంస్థ

**నాయుడు సేవింగ్స్ [ప్రై] లిమిటెడ్.,**

మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-530001.

* ఆకర్షణీయమైన కమీషన్‌లపై ఏజన్సీలు కోరబడుచున్నవి.
* ఇది ఒక ప్రకటన మాత్రమే!